సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
గురువారం | 14 డిసెంబర్ 2023 | పేజీలు 8

### రేపు పలమనేరు, రామకుప్పం మండలాలలో
# పర్యటించనున్న కేంద్ర బృందం

**- జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ఈ నెల 14న జిల్లాలోని పలమనేరు, రామకుప్పం మండలాలలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఏఎఫ్‌డబ్ల్యూ జాయింట్ సెక్రెటరీ పంకజ్ యాదవ్ నేతృత్వంలో 10 మందితో కూడిన బృందం జిల్లాలో వేరుశెనగ పంటను పరిశీలించనున్నారన్నారు. కేంద్ర బృందం ఈ నెల 14 న ఉ.10.30 గం. లకు పలమనేరు



మండలం చేరుకుని శ్రీ రంగరాజపురం, గుండ్లపల్లి గ్రామాలలో గల వేరుశనగ పంటను పరిశీలిస్తారని, అనంతరం రామకుప్పం మండలం చేరుకుని గొర్రిమాకులపల్లి,బందార్లపల్లి గ్రామాలలో పర్యటించి వేరుశనగ పంటను పరిశీలించి మ.2. గం.లకు విజయవాడ బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. బృంద సభ్యులుగా డైరెక్టర్ డిటిఈ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్, హైదరాబాద్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్

మిగతా 2 లో

# విద్యా సాధికారత జగనన్న తోనే సాధ్యం

**- వైఎస్సార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య**

**- సీఎం జగన్ హయాంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

**- వైయస్సార్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఓబుళ రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ రాజశేఖరరెడ్డి**





**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సాధికారిక విద్యా సాధికారిత సాధ్యమవుతుందని వైఎస్సార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య స్పష్టం చేశారు. జగనన్నతోనే విద్యాసాధికారిత కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మార్ పల్లె సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వాన్ని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులందరూ ఆదరించాలని కోరారు. వైఎస్సార్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి ఓబుళ్ రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ...వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంలోనే జగనన్న విద్యా కానుక పేరుతో పది రకాల సామాగ్రితో కూడిన కిట్టును రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అందించారని గుర్తు చేశారు. నాడు - నేడు, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద వంటి అనేక గొప్ప పథకాలతో విద్యా రంగాన్ని ఉన్నతంగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని కొనియాడారు.దేశ విదేశాల్లో విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి వీలుగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్రంలో విద్యారంగాన్ని మహోన్నతంగా రూపొందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని

మిగతా 2 లో



## శ్రీసిటీ ఎండి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన ముఖ్యమంత్రి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతి నగరంలో తాజ్ హోటల్ నందు జరిగిన శ్రీ సిటి ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు బుధవారం సాయంత్రం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు బుధవారం సాయంత్రం 4.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి స్థానిక తాజ్ హోటల్ నందు జరిగిన శ్రీ సిటి ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరై వధువు నిరీష, వరుడు సాగర్ లకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించి 5.15 గం. లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరుగు పయణమయ్యారు. రేణిగుంట విమానాశ్రయం నందు ముఖ్యమంత్రి కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి కళత్తూరు నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి

మిగతా 2 లో

# గాడి తప్పిన వైసీపీ సర్కార్ పాలన



**- పెట్రేగిపోతున్న భూ ఆక్రమణలు, ఇసుక, మైనింగ్, ఎర్రచందనం మాఫియాలు - రోడ్లు, కాలువలు స్మశాన వాటికలు లేక ప్రజల అవస్థలు**

**- చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని"**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ పాలన గాడి తప్పిందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం, గాంధీ పురం పంచాయితీ శ్రీనగర్ కాలనీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ఘూరిటి భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. నిత్యావసర ధరల పెరుగుదల, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీల పెంపు... చివరకు చెత్తపై కూడా పన్నులు వసూలు చేస్తూ వైసీపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలనా పూర్తిగా గాడి తప్పిందని మరోసారి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో సహజ సంపదలైన ఇసుక, మట్టి, ఎర్రచందనం'లతో పాటు భూ ఆక్రమణలు శృతిమించిపోయాయని మండిపడ్డారు. కాలువలు, గుట్టలు, మఠం భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే దిక్కు లేకుండా

మిగతా 2 లో

# ఎన్నికల హామీలు..పక్కాగా అమలు

**నవరత్నాలతో ప్రజల మెరుగైన జీవన విధానం**

**అందుకే ఏపీకి సీఎం జగన్ కావాలి :తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**యర్రావారిపాలెం, తిరుపతి మేజర్ న్యూస్** చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలనకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారు..ప్రజల ముందుకు గర్వంగా వెళ్లగలిగెలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేశారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యర్రావారిపాలెం మండలంలో చేపట్టిన "ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి" అనే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండల పరిధిలోని కమలయ్యగారిపల్లె, చింతగుంటలో "మా నమ్మకం నువ్వే జగనన్న" శీర్షికతో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డ్ ను తుడా ఛైర్మెన్ ఆవిష్కరించారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా పంచాయతీలలో దివంగత మహానేత విగ్రహానికి తుడా ఛైర్మెన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్సీపీ జెండా ఆవిష్కరణ పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ అట్టహాసంగా జరిగింది. కమలయ్యగారిపల్లెలో యోగా ధ్యాన మందిరం, చింతగుంటలో రైతు భరోసా కేంద్రం,, వెల్ నెస్ సెంటర్ ను తుడా ఛైర్మెన్ ప్రారంభించారు.

**మంచి జరిగితేనే ఓటేయండి :** మంచి జరిగితేనే ఓటేయండి.. అని అడిగే ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొనియాడారు. కమలయ్యగారిపల్లె, చింతగుంటలో ఏర్పాటు

మిగతా 2 లో

## శ్రీసిటీ ఎండి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు

# హాజరైన ముఖ్యమంత్రి





పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, టూరిజం, సాంస్కృతిక, యువజన శాఖ మంత్రి ఆర్కె రోజా, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే మరియు టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూధన రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి సాదర స్వాగతం, వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## ఎన్నికల హామీలు..పక్కాగా అమలు

చేసిన బహిరంగ సభలో ప్రజలను ఆకట్టుకునే విధంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగించారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నవరత్నాలలో భాగంగా చారిత్రాత్మకమైన రైతు భరోసా కేంద్రం, సచివాలయం వ్యవస్థ, నాడు – నేడు, అమ్మ ఒడి, చేయూత వంటి తదితర పథకాల అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల మెరుగైన జీవన విధానానికి పునాదులు వేస్తున్నందుకే ఏపీ కి సీఎం జగన్ కావాలని స్పష్టం చేశారు.

**చెవిరెడ్డి దాతృత్వం.. సేవాతత్వం స్ఫూర్తిదాయకం.**

కరోనా కష్ట కాలంలో.. ప్రకృతి వైపరీత్యాల్లో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆపద్బాంధవుడిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిలిచారన్నారు. ప్రజలకు

## మొదటి పేజీ తరువాయి

భరోసా కల్పించారని భరోసా కల్పించారు. ప్రజా నాయకుడుగా ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. తన సంపాదనలో 75 శాతం నా నియోజకవర్గ ప్రజలకు ఖర్చు చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని ప్రశంసించారు. చంద్రగిరిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం స్ఫూర్తి తోనే రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం పురుడు పోసుకుందని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి ఎమ్మెల్యే సొంత నిధులతో 3 వేలకు పైగా నూతన వదూవరులకు పెళ్లి కానుకలు అందజేసి దాతృత్వాన్ని చాటుకుంటున్నారని వివరించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కాకుండా అదనంగా ప్రతి పంచాయతీకి రూ.1 కోటి చొప్పున నిధులు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి పల్లెల ప్రగతికి కృషి చేశారన్నారు. కమలయ్యగారిపల్లె పంచాయతీలో సంక్షేమ నిధులు రూ.10.48 కోట్లు, ఇళ్ల నిర్మాణం, సచివాలయం తదితరాలకు పరోక్షంగా రూ.1.28 కోట్లు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.6.48 కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు వివరించారు. చింతగుంట పంచాయతీలో సంక్షేమానికి రూ.12 కోట్లు, పరోక్షంగా రూ.1.56 కోట్లు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.3.95 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అంతే కాకుండా చంద్రగిరిలో పల్లెలు రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆడదాం ఆంధ్ర" క్రీడా కిట్లను సచివాలయం సిబ్బందికి అందజేశారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో తన ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని తుడా ఛైర్మెన్ విజ్ఞప్తి చేశారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. ప్రజా క్షేత్రంలో మీ బిడ్డగా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎంపిడిఓ, పార్టీ ప్రత్యేక అహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.

### గాడి తప్పిన

## వైసీపీ సర్కార్ పాలన

పోయిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రజా అవసరాలకు ఒక్క సెంటు భూమి కూడా లేకుండా కబ్జా చేసేశారని ఆరోపించారు. మరోపక్క గంజాయి విక్రయాలు పెరిగి యువత పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు సొంత ఇంటి కల గానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నివర్, బురేవి తుఫాన్ల ప్రభావంతో బ్రిడ్జిలు, కల్వర్టులు, వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నా ఇంత వరకు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. చినుకు పడితే గ్రామాలకు గ్రామాలు అంధకారంలోకి వెళ్లిపోతున్నాయని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని వాపోయారు. నియోజకవర్గంలో చాలా గ్రామాలకు స్మశాన వాటికలు లేక చెరువులు, కాలువలు, కుంటలలో ఖననం చేసుకుంటున్నారన్నారు. ప్రతి సమస్యకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు.టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సాధికారత జగనన్న తోనే సాధ్యం

చెప్పారు. అందుకే విద్యార్థులు, యువత, మహిళలు,ప్రజలు వైసిపి ప్రభుత్వానికి వెన్నంటే నిలవాలని కోరారు. వైసిపి ప్రభుత్వ పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే తమకు ఉన్నత భవిష్యత్తు ఉందని విద్యార్థులు అందరూ నమ్ముతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ వైసీపీ ప్రభుత్వానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి అండగా నిలవాలని సూచించారు. తద్వారా అన్ని రంగాల్లో మన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అర్హులైన విద్యార్థులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని తెలిపారు.మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకుంటేనే విద్యార్థుల భవిష్యత్తు రాబోయే తరాల కు ఉన్నత భవిష్యత్తు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పుష్పాంజలు ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మణికంఠ, అశోక్ రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, వంశీ, యశ్వంత్ , అయ్యప్ప, సెంథిల్ కుమార్, వెంకటేష్, కేదార్, సుమారు 8 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### రేపు పలమనేరు, రామకుప్పం మండలాలలో

## పర్యటించనున్న కేంద్ర బృందం

అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కె. పొన్నుస్వామి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ డిడి మహేష్ కుమార్, రూరల్ డెవలప్మెంట్ అండర్ సెక్రెటరీ కైలాష్ సంక్లా, కృష్ణ గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి. దేవేంద్ర రావు, ఎం ఎన్ సి ఎఫ్ సి అసిస్టెంట్ డైరెక్టర్ డా. ప్రదీప్ కుమార్, ఎస్ టి ఏ రీజనల్ ఫాడర్ స్టేషన్ హైదరాబాద్, డిపార్ట్మెంట్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ డైరీయింగ్ అంజు బసెరా, సీనియర్ రిసెర్చ్ ఆఫీసర్,నీతి ఆయోగ్ అనురాధ బటాన, అసిస్టెంట్ అడ్వైజర్ డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ శ్యానిటేషన్, మినిస్ట్రీ ఆఫ్ జల్ శక్తి ఆర్ సంతోష్, అండర్ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సంగీత్ కుమార్‌లు ఉన్నారు.

### సీఎం ను కలసిన

## సత్యవేడు ఎమ్మెల్యే



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో, సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోలేటి సుమన్ కుమార్ కలసి స్వాగతం పలికారు.

### సీఎం జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన

## తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**

సీఎం జగన్మోహన్ రెడ్డికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం తిరుపతిలో శ్రీ సిటీ ఎండీ రవిసన్నా రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరయ్యేందుకు సీఎం విచ్చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ స్వాగతం పలికారు.

## మొండి బాకీల వసూళ్ళుకు చర్యలు

### – టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బాగ్యరాజ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం టౌన్ బ్యాంకులో బుధవారం బ్యాంకు ఛైర్మన్ భాగ్యరాజ్ మీడియా సమావేశం నిర్వహించారు. భాగ్యరాజ్ మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాలలో మూడు కోట్ల రూపాయలను వసూలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. బ్యాంకులో కోటి 90 లక్షలు అవినీతి జరిగగా ఇందులో కోటి రూపాయలు రికవరీ చేశామని అన్నారు. వెంకటేష్ అనే వ్యక్తిని బ్యాంకు సిబ్బంది ఎలాంటి దూషణలు చేయలేదన్నారు. సకాలంలో లోన్లు కట్టి బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## ఆత్మీయతను పంచుతూ.. ఆప్తునిగా ఆదరిస్తూ

**- గడపగడపలో మోహిత్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ**
**- జనంతో మమేకమై సంక్షేమ జాబితాలు అందజేత**
**- తమ అన్నయ్యను గెలిపించాలంటూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజలకు ఆత్మీయతను పంచుతూ వారి కష్టాలు తెలుసుకుని ఆప్తునిగా ఆదరిస్తూ.. జనం కోసం జగన్ చేసిన మేలును వివరిస్తూ సంక్షేమ జాబితాలను అందజేశారు.. తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రతి గడపలో విజ్ఞప్తి చేయగా మోహిత్ రెడ్డి పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆదరణ చూపిస్తూ తప్పకుండా గెలిపిస్తామన్నారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నేతలు కార్యకర్తలు గ్రామ శివార్లలో హర్షిత్ రెడ్డికి పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. యువత జేజేలు పలుకుతుండగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సాదరంగా ఆహ్వానం పలికారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన హర్షిత్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ జాబితాను అందజేసి వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గడన గడపలో సంక్షేమ జాబితాలు అందజేసి తన దృష్టికి వచ్చిన చిన్నపాటి సమస్యలను అక్కడి అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రూ.9కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు: పనపాకం పంచాయతీలో రూ.9 కోట్లు ఖర్చు చేసి వివిధ రకాల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, జగనన్న సమావేశ మందిరాలు, సిమెంటు బెంచీలు, రచ్చబండలతో పాటు ప్రజలకు ఉపయోగకరమైన అన్ని రకాల వసతులు కల్పించామని వివరించారు. ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు కాకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కష్టం వచ్చినా, ఆపద వచ్చినా, పండుగలు, పర్వదినాలు వచ్చినా అండగా నిలచి కుటుంబ పెద్దగా అందరికీ అందించే కానుకలతో సంతోషంగా ఉన్నామంటూ పలువురు గ్రామస్తులు హర్షిత్ రెడ్డికి గుర్తు చేస్తూ తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరిస్తామని మాట ఇచ్చారు. పనపాకం గ్రామ పంచాయతీలో హర్షిత్ రెడ్డికి లభించిన ఆదరణతో పార్టీ నేతల్లో నూతనోత్సాహం నిండుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అగరాల భాస్కర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజు, మణి యాదవ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బలిజలు ఏకం కావాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

బలిజ కులస్తులందరూ ఐకమత్యంగా ఉండాలని పుంగనూరు కృష్ణదేవరాయ బలిజ సంఘం ప్రతినిధి పూల త్యాగరాజు బుధవారం తెలిపారు. మదనపల్లికి చెందిన బలిజ సంఘం నాయకులు పుంగనూరులో కృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బలిజలను ఆహ్వానించారు. త్యాగరాజు మాట్లాడుతూ, మదనపల్లి, పుంగనూరులో కూడా శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పుంగనూరు సమీపంలో శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌ను ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలు విలువ చేసే స్థలాన్ని బలిజలకు విరాళంగా ఇచ్చిన మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. బలిజలు అందరూ ఐక్యమత్యంతో వైఎస్ఆర్సిపి కి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నానబాలమణి, గోపి, విజయ్ కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్ర పై సమీక్ష సమావేశం



**పలమనేరు మేజర్ న్యూస్**

పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం నందు ఈనెల 16వ తేది, శనివారం రోజున జరగబోవు "సామాజిక సాధికార బస్సు యాత్ర"ను విజయవంతం చేసే క్రమంలో నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల ప్రముఖులతో మరియు అన్ని మండలాల పార్టీ ముఖ్య నాయకులుతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే వెంకటేగౌడ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు పాల్గున్నారు.

# ఆలరించిన తోటి వేషం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతరలో సందర్భంగా మొదటి రోజు బుధవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి సుబ్రమణ్యం రాజు వారి బృందంచే తోటివేషంతో పురవీధుల్లో ఊరేగుతూ తమ మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, రామ్మూర్తి, జగదీష్, కృష్ణ యాదవ్, తులసి, రత్నారెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణోత్సవము ఏర్పాట్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:**
ఈ నెల 16 వ తేదిన తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరగబోవు శ్రీవారి కళ్యాణోత్సవమునకు టిటిడి అధికారుల బృందంతో కలిసి పలమనేరు పట్టణం మదనపల్లి రోడ్డు నందు గల సాయి బాబా గుడి ప్రక్కన గల మైదానం నందు జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే వెంకటేగౌడ పరిశీలించారు.ఈ సందర్భంగా కళ్యాణోత్సవం లో పాల్గునే శ్రీవారి భక్తులకు ఎ లాంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు.ఆయన వెంట చాముండేశ్వరి సుధాకర్, వైసిపి గంగవరం మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, జడ్పిటిసి చంద్రప్ప, గంగవరం మండలం సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గిరి రాజారెడ్డి, వీకోట ఎంపీపీ యువరాజ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహల్లాద, పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప,పెద్దపంజాణి మండల కన్వీనర్ బాగా రెడ్డి తదితరులు ఉన్నారు.



# జనవరి 5న తుది ఓటర్ల జాబితా

**- అన్ని ఫార్మాట్లకు దరఖాస్తు ల స్వీకరణ**
**- జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తీసివేతలకు సంబంధించి దరఖాస్తులు అందాయని, అందిన దరఖాస్తులకు సంభందించి ఈ నెల 26 వరకు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి జనవరి 5న పారదర్శక తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ రాజశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. ఎపిక్ కార్డులు పోస్టల్ కార్యాలయం నుంచి నేరుగా ఓటర్ల అడ్రస్ కు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తీసివేతలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో అత్యంత పారదర్శకంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ప్రతినిధి భాస్కర్, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్ లు పాల్గొన్నారు.



# అంగన్వాడి వర్కర్ల సమ్మెకు పలువురి మద్దతు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడి వర్కర్లు చేపట్టిన సమ్మెకు పలువురు మద్దతు లభించింది. మంగళవారం నుంచి సమ్మె చేపట్టిన అంగన్వాడి వర్కర్లకు బుధవారం నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్ మద్దతు తెలిపి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు పలు హామీలు గుప్పించి వారికి ఎలాంటి న్యాయం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అలాగే టిడిపి నాయకుడు పోతు గుంట విజయబాబు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై తాము వారికి మద్దతు తెలిపి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా సిఐటియు ఆధ్వర్యంలో పలువురు కమ్యూనిస్టు నాయకులు అంగన్వాడి వర్కర్ల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, టిడిపి నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డా అగర్వాల్స్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ శ్రీకాళహస్తిలో ప్రారంభం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
భారతదేశంలో అతిపెద్ద కంటి సంరక్షణా కేంద్రాలలో ఒకటైన డా అగర్వాల్స్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ శ్రీకాళహస్తిలో తన ప్రాథమిక కంటి సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్లు డా అగర్వాల్స్ ఐ క్లినిక్‌ను ప్రారంభించారు. డా అగర్వాల్స్ ఐ క్లినిక్ ఒక ఆధునిక కంటి సంరక్షణ సదుపాయం, ఇందులో నిపుణులైన వైద్యులు సంపూర్ణ కంటే ఆరోగ్య చెక్-అప్స్ అందిస్తారు. కేంద్రంలో రిఫ్రాక్షన్ డిగ్రీ, కంటి ఒత్తిడి, విజువల్ తీక్షణతలను ఖచ్చితంగా అందనా వేయుటకు కంటి శుక్లాలను ప్రారంభదశలో కనుగొనుటకు అత్యాధునిక ఉపకరణాలు ఉన్నాయి. ఎవరైనా కంటి ఆసుపత్రికి వచ్చి ఉచిత సంపూర్ణ కంటే చెక్-అప్ నిపుణులైన వైద్యులు నుండి ఉచిత కన్సల్టేషన్ ను అందుకోవచ్చు. డా అగర్వాల్స్ ఐ క్లినిక్, శ్రీకాళహస్తిలొ ఏదైనా లెన్స్ కొనండి ఒక ఫ్రీమ్ ఉచితంగా పొందండి అనే ప్రారంభ ఆఫర్ తోపాటు ఉచిత శుక్షాల చెక్ అప్పి కూడా అందిస్తోంది. డా. సుమంత్ రెడ్డి ఎంఎస్, ఎఫ్ఎంఆర్ఎఫ్, ఎస్వీఆర్ఆర్ఎఫ్ రీజనల్ హెడ్-క్లినికల్ సర్వీసెస్, డా ఆగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ వారు తెలిపారు, దేశవ్యాప్తంగా సంపూర్ణ కంటి- సంరక్షణ అందుబాటులోకి తేవాలనే మా అంకితభావానికి ఫలితమే డా అగర్వాల్ఫ్ ఐ క్లినిక్. ఇది సుశిక్షితులైన ఆప్టోమెట్రిస్ట్స్ స్థానిక బనాభా యొక్క కంటి సంరక్షణ అవసరాలకు సహకారాన్ని అందించుటకు రెగ్యులర్‌గా కేంద్రాన్ని సందర్శించే నిపుణులైన వైద్యులు సమ్మేళనాన్ని అందిస్తుంది. కేంద్రంలో వివిధ కంటి పరిస్థితులను నిర్ధారించుటకు మరియు చికిత్స అందించుటకు స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ఉపకరణాలు ఉన్నాయి. ఇక్కడి పరిసర ప్రాంతాలలో కూడా నాణ్యమైన కంటి సంరక్షణ లభ్యతను మెరుగుపరచడం కూడా దీని లక్ష్యాలలో ఒకటి. గ్రామీణ జనాభాకు ప్రాథమిక కంటి సంరక్షణ అందుబాటులోకి తేవడం గ్రామీణ సెమీ-అర్బన్ జనాభాలో కంటి సంరక్షణ సేవలను అందుకోవడాన్ని పెంచడంలో సహాయం చేయడం డా అగర్వాల్స్ ఐ క్లినిక్ లక్ష్యం ఈ సందర్భంగా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో అగర్వాల్స్ ఐ క్లినిక్ ను ప్రారంభించడం నాకంతో సంతోషంగా ఉంది. జాగ్రత్తలు తీసుకొని కంటేని కాపాడుకోవడం చాలా ముఖ్యం. అన్ని వయసులలో మంచి కంటి చూపును నిలిపి ఉంచటానికి రెగ్యులర్ గా కంటి చెక్- అప్స్ చేయించుకోవడం చాలా మంచిదని తెలిపారు, ముఖ్యం. డా అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ నుండి కంటి క్లినిక్ బృందం గ్రామీణ ప్రాంతాలలోని విస్తారంగా ప్రచారం చేసి నిరుపేదలకు అన్ని రకాల కంటి పరీక్షలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ దొర వేలు, అగర్వాల్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుభేరిపై అప్రమత్తమైన సిఆర్పిఎఫ్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రామచంద్ర యాదవ్ సదుం రైతు భేరిపై అప్రమత్తమైన సిఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు రామచంద్రయాదవ్ భద్రతపై సమీక్షించిన సిఆర్పిఎఫ్ కమాండెంట్ బెంగుళూరు సిఆర్పీఎఫ్ హెడ్ క్వార్టర్స్ నుంచి వచ్చిన అధికారులు గతంలో సదుంలో రైతు భేరిని అడ్డుకున్న వైసిపి నాయకులు రైతు భేరిని అడ్డుకునేందుకు వైసిపి ప్లాన్ ఎన్ని అవాంతరాలు ఎదురైనా రైతు భేరి నిర్వహించి తీరుతామంటున్న రామచంద్రయాదవ్ రామచంద్రయాదవ్ భద్రతపై కీలక సమీక్ష అవసరమైతే అదనపు బలగాలు పంపుతామన్న కమాండెంట్.

# సత్యవేడులో రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పలువురు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం రెండో రోజు కూడా కొనసాగింది.సత్యవేడు ఐసిడిస్ ప్రాజెక్టు వద్ద సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని సత్యవేడు, వరదయ్యపాలెం,బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు చెందిన అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఎన్నికల హామీల్లో భాగంగా అంగన్వాడీ వర్కర్లకు తెలంగాణ రాష్ట్రం కన్నా ఎక్కువ వేతనం చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తామని,కల్లబొల్లి కబుర్లు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక,అంగన్వాడీల సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు.మహిళ శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా సీఎం జగన్ అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.లేదంటే హామీలు అమలు చేసేంతవరకు అంగన్వాడీ కేంద్రాలు తెరిచేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు నిర్మల, శాంతి, భువన, కాంతమ్మ, విజయ, మంజుల,ఝాన్సీ,సురేఖ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఐవి పై ఉపాధ్యాయులకు శిక్షణ

**కార్వేటినగరం( మేజర్ న్యూస్) :** ఉమ్మడి జిల్లాలో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు అడోలసెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నందలి ఎంపిక చేయబడిన 136 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు /ఉపాధ్యాయులు తేది 14-12-2023 మరియు 15-12-2023 న డైట్,కార్వేటినగరం నందు జరుగు జిల్లా స్థాయి ఎస్ టీ ఐ మరియు హెచ్ఐవి పై ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు తెలియపరచడమైనది. ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు కానీ లేదా ఉపాధ్యాయుడు కానీ హాజరు కావచ్చును. ఈ శిక్షణా కార్యక్రమానికి రావడానికి బయాలజీ ఉపాధ్యాయునికి ప్రాధాన్యతను ఇవ్వవలెను ప్రొసీడింగ్స్ లో తెలుపబడిన విధంగా ఆయా పాఠశాలలకు కేటాయించిన తేదీలలో ఒకరోజు శిక్షణకు హాజరుకావలెను. మొత్తం 136 పాఠశాలలలో 68 పాఠశాలల ఉపాధ్యాయులకు 14వ తేదీన మరియు మరొక 68 పాఠశాలల ఉపాధ్యాయులకు 15వ తేదీన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తేదీల వారీగా 136 పాఠశాలల వివరములు ఉప విద్యాశాఖ అధికారులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయడమైనది. జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం అనంతరం శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లు వారి యొక్క పాఠశాలల్లో ఈ ప్రోగ్రాంను నిర్వహించాల్సి ఉన్నందున అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది. సదరు ప్రోగ్రాంకు హాజరగు వారికి భోజన సదుపాయం మరియు ప్రభుత్వ నిబంధనల మేరకు టి ఏ కల్పించబడును. కేటాయించబడిన 136 పాఠశాలల నందలి ప్రధానోపాధ్యాయులు,ఒక ఉపాధ్యాయులు వారికి కేటాయించబడిన తేదీలలో మాత్రమే ప్రోగ్రాంకు హాజరు కావలసిందిగా తెలియపరచడమైనది. సదరు శిక్షణా కార్యక్రమానికి హాజరగు ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులు బ్యాంక్ అకౌంట్ నెంబరు, %×ఖీూజ% కోడ్ (బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ నకలు) వివరములను ప్రిన్సిపల్, ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్వేటినగరం వారికి సమర్పించవలసిందిగా తెలియపరచడమైనది. ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరములకు డైట్ లెక్చరర్.ప్రభాకర్ 9440757761 నంబర్ ను సంప్రదించగలరు.

## డాక్టర్ శిరీష గేట్‌లో ప్రాంగణ ఎంపికలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** గేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తు న్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఉదయం 9:30 గంటల నుంచి భవాని నగర్లోని గెట్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణ ఎంపికలు ప్రారంభమవుతాయని, ఇందులో టేక్ మహేంద్రలో బిపిఓ, ఫ్లిప్ కార్డ్, ఐ డి ఎఫ్ సి లో డిప్యూటీ మేనేజర్, అసోసియేట్ మేనేజర్, ముత్తూట్ ఫైనాన్స్‌లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీసెస్, ఐసిఐసిఐలో రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాలకు డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, చదివిన అభ్యర్థులు కావాలన్నారు. ఇతర వివరాలకు 9000072357, 8099088704, 900041345, 8247520 207 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఆంధ్ర స్పీడ్ స్కేటింగ్ రాష్ట్రస్థాయి పోటీలు గోల్డ్ మెడల్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ శ్రీరామ్ నగర్ కాలనీ డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాల నందు చదువుతున్న 5 తరగతి విద్యార్థి జె. కమలేష్ యాదవ్ తిరుపతి నగరంలో శ్రీనివాస క్రీడా సముదాయంలో జరిగిన ఆంధ్ర స్పీడ్ స్కేటింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 14 విభాగంలో 200 మీటర్లు 400 మీటర్లు 1000 మీటర్లు 100 మీటర్లు రిలే గ్రూప్ నందు గోల్డ్ మెడల్ సాధించాడు దీనితో కోయంబత్తూర్ లో జనవరి 27, 28న జరుగునున్న నేషనల్ ఛాంపియన్ షిప్ కి ఎంపిక కావడం జరిగింది. విజేతగా నిలిచిన కమలేష్ యాదవ్‌కి రత్నం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణ కిషోర్ , వాసంతి కిషోర్, ప్రత్యేకంగా తమ శుభాభినందనలు తెలిపారు. ఇంకా ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ , మేనేజర్ దైవజ్ఞాచారి, పీ.ఈ.టి రవికుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలిపారు.

## ఘనంగా వడ్లతాంగళ్ చెంగల్రాయరెడ్డి వర్ధంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైసీపీ నేత, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి తండ్రి చెంగల్రాయరెడ్డి నాలుగవ వర్ధంతి వేడుకలు బుధవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదట శ్రీకాళహస్తి పట్టణం బాబుఅగ్రహారం కూడలిలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వడ్లతాంగళ్ చెంగల్రాయరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. చెంగల్రాయరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, గుణశేఖర్ నాయుడు, రత్నం రెడ్డి, పఠాన్ ఫరీద్, దొరబాబు, మణిశ్రీ, గెరటారెడ్డి, మల్లేపల్లె శీను, ఫాజిల్, రమేష్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో మంత్రి మెరుగు నాగార్జున



**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి మెరుగు నాగార్జున దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతు.రాష్ట్రానికి మళ్లీ సీఎం జగన్ ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించానన్నారు. భావితరాల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి మళ్లీ సీఎం కావాలన్నదే నా కోరిక అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు రాజీనామా చేయలేదని, రాజీనా చేసిన ఎమ్మెల్యే మా వారే అని ఆయన మాతోనే ఉంటారని అన్నారు. వ్యక్తిగత కారణాల వల్లే ఆయన రిజైన్ చేసారన్నారు. అక్కడ ఉన్న పరిస్థితుల బట్టే ఇంచార్జ్ లకు స్థాన చలనం కలుగుతుదని, సీఎం జగన్ ఫోటో పెట్టుకొనే మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యానని,ఈ సారి 175కి 175 స్థానాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## డ్రైనేజీ ఆక్రమణ- పట్టించుకోని పంచాయతి అధికారులు



**చౌడేపల్లి(మేజర్ న్యూస్):** మండలం లోని చారాల గ్రామపంచాయతీ నందు 1996-97 లో ప్రభుత్వ నిధులతో చారాల యస్సి కాలనీ నందు ప్రధాన వీధి లో తోటి రామకృష్ణ ఇంటి వెనక నుండి పలమనేరు-చౌడేపల్లి ప్రధాన రహాదారి వరకు వీధికి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించారు.ఐతే ప్రస్తుతం వర్షాభావం వలన పూర్తిగా పూడిపోయినది.ఇదే అదునుగా భావించిన కొందరు డ్రైనేజీ కాలువలను పూర్తిగా ధ్వంసం చేసి వాటిపైన ఇంటి ప్రహరీ నిర్మాణాలు చేసియున్నారు.అప్పటి నుండి గ్రామస్తులు ఎందరో పంచాయతీ అధికారులకు పిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవు.తర్వాత స్పందన కార్యక్రమం లో ఒక స్వచ్ఛంద సేవా నిర్వాహకుడు పిర్యాదు చేయగా స్పందనలో సైతం పరిష్కారం కాలేదు.ఐతే ఈ విషయం పైన సదరు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మంగళ గిరి వారికి పిర్యాదు చేయగా అక్టోబర్ నెలలో ఉత్తర్వులు వస్తే పంచాయతీ అధికారులు రెవిన్యూ అధికారుల పైన ,రెవిన్యూ అధికారులు పంచాయతీ అధికారుల పైన చెప్పుకుంటున్నారే గాని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు.సంబందిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# కబ్జాకు కాదేది అనర్హం

**- ప్రభుత్వ స్థలాలు, ప్రకృతి వనరులను కాపాడాలి**

**- ఆర్డిఓ అధికారులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు**



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరులో కబ్జాకు కాదేది అనర్హమనే పంథాలో వైకాపా నేతలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు పాల్పడుతున్నారని దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలమనేర్ పట్టిన టిడిపి నాయకులు కోరారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని గంటా ఊరు కాలనీలో లక్షలాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కొందరు అక్రమార్కులు చదును చేసి మంగళవారం కబ్జాకు యత్నించడం పై స్థానిక టీడీపీ నేతలు బుధవారం ఆర్డిఓ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కబ్జాకోరులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆర్.బి.సి.కుట్టి మరియు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజులు మాట్లాడుతూ.... ప్రభుత్వ స్థలాలను ప్రకృతి వనరులను వైకాపా నేతలు దర్జాగా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే కోట్లాది రూపాయల స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని, ఈ విషయం తెలిసి అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులే వైకాపా నేతలకు తొత్తులుగా పనిచేస్తుండడం విచారించదగిన అంశమని పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు సైతం కబ్జా గురై కనుమరుగయ్యే పరిస్థితులు లేకపోలేదన్నారు. కాబట్టి అధికారులు ఇకనైనా కబ్జా కోరల నుంచి ప్రభుత్వ స్థలాలను, ప్రకృతి వనరులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అలా లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ తరఫున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజాపీర్, శ్రీధర్, సుబ్రహ్మణ్యం, సుబ్బు,సురేంద్ర, సాదిక్ తదితరులు ఉన్నారు.

## రైతులు భూపట్టాలను సద్విని చేసుకోవాలి-తహసిల్దారు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులకు మంజూరు చేసిన భూపట్టాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం తహసిల్దారు ఆర్ జయంత్ కుమార్ కోరారు. బుధవారం వెదురు కుప్పం తహసిల్దార్ కార్యాలయంలో రైతులకు భూపట్టాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంపిణీ చేసిన భూపట్టాలపై హక్కులను కలిగి ఉంటారని, దీనిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కె వి ఎం అగ్రహారం రెవెన్యూ పరిధిలోని ముగ్గురికి భూపటాలను పంపిణీ చేశారు. కె వి ఎం అగ్రహారంలోని గోవిందమ్మ అనే మహిళకు భూమిని కేటాయిస్తూ పట్టాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్ల వెంగనపల్లి విఆర్ఓ హేమాద్రి రెడ్డి, రైతులు పాల్గొన్నారు

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**: అంగన్వాడీ కార్యకర్తలకు జనసేన నాయకులు మద్దతు**

**కార్వేటినగరం( మేజర్ న్యూస్) :** అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,తెలంగాణ కన్నా అదనంగా అదనంగా జీతాలు పెంచాలని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్వేటి నగరం మండలం, ఎస్ఆర్ పురం మండలం, వెదురుకుప్పం మండలం, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు నిరవదిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి మమత మాట్లాడుతూ.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీలందరికీ గ్రాట్యూటీ అమలు చేయాలన్నా రు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వడంతో పాటు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 2017 టీఏ, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచుతూ వేతనంతో కూడిన మెడికల్ సెలవు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, రాణి, సుగుణ, యువరాణి, లక్ష్మీ నరసింహ, ఉమా అంగన్వాడీ హెల్పర్లు, జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్ వారి బృందం మద్దతు పలికారు.



# అధ్వాన్నంగా మధ్యాహ్నం భోజనం

- మెనూ పాటించకుండా ఇష్టాను సారంగా వ్యవహారం
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- వ్యవహారంపై అనేక అనుమానాలు



వ్యవహారంపై అనేక అనుమానాలు
బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్

మండలంలోని కడపనతం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అద్వాన్నంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం గోరుముద్ద పథకం ద్వారా మధ్యాహ్న భోజన విధానాన్ని పూర్తిగా మార్చేశామని చెప్పుకుంటున్న అధికారుల నిర్లక్ష్యం ఉపాధ్యాయుల అలసత్వం నేతృత్వంలో అది అధ్వానంగా మారింది. జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించగా భోజనం ఎలాంటి రుచి పచీ లేకుండా అధ్వాన్నంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. కూరగాయలతో నిండి ఉండాల్సిన సాంబారును కేవలం టమాటాలతో చేసి అక్కడి నిర్వాహకులు చేతులు దులుపుకున్నారు. భోజనం లోకి పప్పు తో పాటు రసం అందించాల్సి ఉండగా కేవలం పప్పు మాత్రమే వడ్డించి రసం ఎత్తేసారని పిల్లలు చెబుతున్నారు. మెనూ పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహారం కొనసాగుతున్న పాఠశాలలో పర్యవేక్షణ నిర్వహించాల్సిన హెచ్ఎం ఎలాంటి సమాచారం లేకుండా కనీసం లీవ్ లెటర్ కూడా పెట్టకుండా వెళ్లిపోయారని అక్కడి ఉపాధ్యాయులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం గురించి ఎలాంటి సమాచారమైన ఇతరులకు తెలియజేస్తే తమను తీవ్రస్థాయిలో దండిస్తారని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భయం గుప్పెట్లో కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక తహసిల్దార్ ఎంపీడీవో జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ముక్కంటి సేవలో వినియోగదారులు



## హక్కులు ఏపీ న్యాయమూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం వినియోగదారులు హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ సూర్య భాస్కరం దర్శించుకున్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ ఈమెకు ముక్కంటి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీఆర్ సీ ఏపీడిప్యూటీ చైర్మన్ కోటేశ్వర బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, డిప్యూటీ చైర్ పర్సన్లు వినుకొండ మాధురి, రాధిక, రాష్ట్ర సభ్యులు వెంకట కిషోర్, దామా విజయ్ కుమార్, హరీష్, బాలాజీ రెడ్డి, పోలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా జస్టిస్ సూర్య భాస్కరంను ఎన్ సీఆర్ సీ బృందం సభ్యులు ఎంజీఎం హోటల్ ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. సూర్య భాస్కరం మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.

## సిద్దేశ్వర స్వామి దర్శించుకున్న మోహిత్ రెడ్డి



**తలకోన, తిరుపతి మేజర్‌న్యూస్:** తలకోన శ్రీసిద్దేశ్వర స్వామి వారిని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దర్శించుకున్నారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకున్న తుడా చైర్మన్ కు ఆలయ ఈఓ జయకుమార్ ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనానంతరం ఆలయ అర్చకులు మోహిత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ఆలయ ఈఓ తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డికి వివరించారు. కోనేరు నిర్మాణానికి నిధులు తదితర అంశాలను మోహిత్ రెడ్డి ఆరా తీశారు. మోహిత్ రెడ్డి వెంట పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు సన్మానించిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ డాక్టర్ థామస్ దంపతులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చెన్నై విమానాశ్రయంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి , కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపు దిశగా పైనుంచి సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## అంగన్ వాడీల ఆందోళనకు మద్దతు తెలిపిన బీసీవై పార్టీ చీఫ్ రామచంద్ర యాదవ్



**పుంగనూరు, మేజర్ న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. అంగన్ వాడీల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిత్తరు జిల్లా పుంగనూరులో ధర్నా చేస్తున్న అంగన్ వాడీలకు భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు బొడె రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. పిల్లలు, తల్లులు, బాలింతలు, కిషోర బాలికలు ఇలా భిన్న వర్గాల సేవల్లో అవసరమైతే 24/7 పనిలో ఉండే అంగన్ వాడీలకు ఈ ప్రభుత్వం మోసగించిందని ఆయన అన్నారు. బీసీవై పార్టీ అంగన్ వాడీలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని రామచంద్ర యాదవ్ తెలిపారు. వారి పోరాటంలో పార్టీ మద్దతు ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే వారి డిమాండ్ల మేరకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. తమ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా అంగన్ వాడీల అంశాన్ని చేరుస్తామని రామచంద్ర యాదవ్ హామీ ఇచ్చారు. బీసీవై పార్టీ చీఫ్ తమ శిబిరానికి వచ్చి మద్దతు తెలియజేయడం పట్ల అంగన్ వాడీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వైయస్ఆర్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కిషోర్



**బైరెడ్డి పల్లి మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ లో చిత్తూరు జిల్లా వాసులకు చోటు కల్పించారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పలమనేరు నియోజకవర్గానికి చెందిన శ్రీనివాసన్ కిషోర్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కిషోర్ గతంలో జిల్లా బిసి సెల్ కార్యదర్శిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉన్నత పదవి రావడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి, యంపీ రెడ్డప్ప కి, ఎమ్మెల్యే వెంకటే గౌడ కి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు హేమంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, వచ్చే ఎన్నికల్లో మరొక సారి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గంలోని పలువురు నాయకులు కిషోర్ ని కలిసి అభినందనలు తెలియజేసారు.

## అంగన్వాడీల సమ్మెకు మానవ హక్కుల సంస్థ సంఘీభావం



**పలమనేరు మేజర్ న్యూస్**

అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ డిమాండ్ల సాధన కోసం పలమనేర్ పట్టణంలో చేస్తున్న సమ్మెకు జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ బృందం బుధవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్ద జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలయుధం, పార్థసారథి, మనీ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు ఎన్నో ఏళ్ల నుండి ఐసిడిఎస్ ను కాపాడుకోవడానికి అహర్నిశలు కృషి చేశారని అలాంటివారికి కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు మొండిగా వ్యవహరించడమే కాకుండా వారిని శ్రమ దోపిడికి గురి చేస్తూ హక్కులను హరించడమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వలన కార్మికులు హక్కుల కోసం వీధి పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గతంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ కు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కనీస వేతనంతో పాటు వారికి ఉద్యోగ భద్రత పీఎఫ్, ఈఎస్ఐ, మినీ అంగన్వాడీ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని వివిధ రకాల యాప్లను రద్దుచేసి పని భారం తగ్గించాలన్నారు . ఈ కార్యక్రమంలో రవికుమార్, సోము, సుబ్రహ్మణ్యం, శ్యామల, బాలాజీ, ఆనంద, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థి మానవయ విలువను తెలుసుకొని ఆచరించడం ద్వారా సాధించవచ్చు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** ప్రతి విద్యార్థి మానవీయ విలువలను బాగా తెలుసుకొని ఆచరించడం ద్వారా విద్యాభివృద్ధిని సాధించవచ్చునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలు రెడ్డి తెలిపారు. స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో జరిగిన మనవీయ విలువలు వృత్తి ధర్మాలు సదస్సు లో పాల్గొని మాట్లాడారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ ఎగ్జామ్స్ లో ఎత్తిక్స్ ఎన్విరాంన్మెంట్ సైన్స్ ఎగ్జామ్స్ ల లోతప్పకుండా పాస్ కావాలని తెలిపారు పుత్తూరు డీగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్. వెంకటేషన్ విద్యార్థుల కు మనవీయ విలువలు గురించి వివరిస్తూ విలువలు పాటించడము ద్వారా ప్రతి ఒకరు ఆనందంగా జీవించవచ్చు అన్నారు డాక్టర్ కమలాకర రెడ్డి మాట్లాడుతూ మనవీయ విలువలతో సామాజిక న్యాయము సాధించ వచ్చునానారు. యీ కార్యక్రమం లొ లెక్చర్లు రాజేష్ కుమార్ డాక్టర్ మాధవ నాయుడు సుబ్బారావు కృష్ణ కిషోర్ మునెమ్మ విద్యార్థుల పాల్గొన్నారు.



## క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు

### వ్యవసాయ వర్సిటీలో అంతర్ కళాశాల పోటీలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రెండో విడత అంతర్ కళాశాలల క్రీడా పోటీలు, సాహిత్య సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పలు పోటీలను బుధవారం విద్యార్థులకు నిర్వహించారు. సోలో డాన్స్, క్లాసికల్ డాన్స్ ఫోక్ డాన్స్, క్రియేటివ్ ఆర్ట్స్ లో కొల్లెజ్, కార్టూనింగ్, తెలుగు ఇంగ్లీష్ భాషలో వ్యాసరచన పోటీలు, క్రీడల్లో వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ చెస్, క్యారమ్స్ పోటీలు వివిధ కళాశాలల మధ్య పోటీలు నిర్వహించామని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## సీఎంకు స్వాగతం పలికిన సునీల్ చక్రవర్తి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర రవాణాశాఖ సభ్యులు ముత్తం శెట్టి సునీల్ చక్రవర్తి స్వాగతం పలికారు. బుధవారం శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.

## మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు ఘనస్వాగతం



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ మంత్రి, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రకి తిరుపతి పార్లమెంటు టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, టీడీపీ బీసీ నేతలు ఘనస్వాగతం పలికారు. బుధవారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈకార్యక్రమంలో బీసీ నాయకులు గాండ్ల జగన్నాథం, వడ్డెర శ్రీరాములు, ఆముదాల తులసీదాస్, పెరుమాళ్, సత్తు మధుసూదన్ యాదవ్ , రామయ్య, మధుసూదన్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన కన్నన్



**కుప్పం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును విజయవాడలో బుదవారం దళిత నాయకులు కన్నన్ కలిసారు.అలాగే కుప్పం నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నేతలు చంద్రబాబును కలిసారు.

## సీఎం జగన్ కు వీడ్కోలు పలుకుతున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్ :** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం సాధర వీడ్కోలు పలికిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. బుధవారం విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు పక్కన తిరుపతి నగరంలోని తాజ్ హోటల్ కు బయలుదేరి వెళ్లారు. తాజ్ హోటల్ నందు శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న సీఎం వధూవు నిరీష వరుదు సాగర్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తాజ్ హోటల్ లో కార్యక్రమాలు ముగించుకమకున్న సీఎం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయంకు బయలు దేరారు. విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి కళత్తూరు నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్ అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం టూరిజం సాంస్కృతిక, యువజన శాఖ మంత్రి ఆర్కె రోజా, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, డిఐజి అమ్మి రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, పాల్గొన్నారు.

## వై.ఎస్ గేట్ క్రిస్మస్ వేడుకలలో పూతలపట్టు టి డి పి అభ్యర్థి మురళీమోహన్

### అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

**ఐరాల,(మేజర్ న్యూస్)** ఈనెల 25 వతేది జరుగనున్న క్రిస్మెస్ వేడుకలలో భాగంగా బుధవారం ఐరాల మండలం వై.యస్.గేట్ నందు విశ్వాస ప్రార్ధన మందిరం నందు పాస్టర్ పాల్ రాజ్ , అవార్డ్ కె. రవి అధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చర్చ్ పాస్టర్ ల తో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిదులు గా పాస్టర్ నరేష్ , టీడీపీ పూతలపట్టు నియోజకవర్గం ఇన్ చార్జ్ ,అభ్యర్థి కలికిరి మురళి మోహన్ ,టీడీపీ ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ నాయుడు, పార్లమెంట్ రైతు ఉపాధ్య క్షులు హరిబాబు నాయుడు,మాజీ జెడ్పీటీసీ నియోజకవర్గం మహిళ నాయకురాలు లత లు పాల్గొన్నారు. ఈమేరకు పాస్టర్ నరేష్ ప్రార్దన వాక్యాలు చదివి 70 మంది పాస్టర్ లకు క్రిస్మస్ గిఫ్ట్ లు అందచేశారు. తరువాత టీడీపీ నాయకులు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆ ప్రభువు కృప తో ఉండాలని అకాంక్షిం చారు.తరువాత 70 మంది పాస్టర్ లకు మరియు విశ్వాసులకు క్రిస్మస్ సందర్బంగా దుస్తులు పంపిణీ చేశారు,అలాగే చర్చ్ అభివృధి కి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏర్రేపలే సుబ్బారెడ్డి, హేమచంద్ర నాయుడు,ఢిల్లీ, శ్రీదర్,ప్రవీణ్ ,యువ నాయకుడు ప్రదీప్, అంబెద్కర్ యవజన సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్, ఐరాల యువత వెంకటేష్,సురేంద్ర , భరత్,శీను, వెంకటాద్రి, నియోజకవర్గ పరిధిలోన్న చర్చ్ పాస్టర్ లు మరియు వై.యస్.గేట్ చర్చ్ విశ్వాసులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### చిత్తూరు వన్ టౌన్ సి ఐ విశ్వనాథరెడ్డి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** చిత్తూరు నగరంలో ఆటో లు నడుపుతున్న డ్రైవర్లు కచ్చితంగా రోడ్డు నియమ నిబంధనలను , ట్రాఫిక్ రూల్స్ ను తప్పక పాటించాలని చిత్తూరు వన్టౌన్ సీఐ విశ్వనాథరెడ్డి సూచించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నగరంలోని ఆటో డ్రైవర్లకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఆదేశాల మేరకు చిత్తూరు నగరంలో ట్రాఫిక్ పోలీసులు విధించిన నియమ నిబంధనలను వన్వే రూల్స్ ను పాటించాలన్నారు అలాగే నిర్దేశించిన సమయంలోనే చిత్తూరు నగరంలో వివిధ రకాల వాహనాల ద్వారా లోడింగ్ , అన్ లోడింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ఉలసయ్య , వన్ టౌన్ ఎస్సైలు మల్లికార్జున , భారతి ఇతర సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీల ఆటస్థలాలు పరిశీలన



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర పోటీలకు ఆట స్థలాలను ఎంపీడీఓ రాజేంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మండలంలో 1824 మంది క్రీడాకారులను ఎంపిక చేయాలని టార్గెట్ ఇచ్చిందన్నారు. అయితే మండలంలో 2,514 మంది క్రీడాకారులు పాల్గొనందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. వీరిలో 1242 మంది, పురుషులు 1272 మంది మహిళల పేర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. వీరికి ఈనెల 15 నుంచి జనవరి 18వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆటల పోటీలను గ్రామ సచివాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు సౌకర్యార్థకంగా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, కార్యదర్శి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో భారీ మెజారిటీతో గెలవ బోతున్నాం

### కార్యకర్తలతో చంద్రబాబు.



**కుప్పం, మేజర్ న్యూస్:** గత ఏడు ఎన్నికల లోనూ రానంత భారీ మెజారి టీతో కుప్పంలో గెలవబోతున్నాం, అలాగే గత 35 ఏళ్లలో కుప్పాన్ని ఎంత అభివృద్ధి చేశామో అంతకన్నా ఎక్కువ వచ్చే ఐదేళ్లలో చేసి చూపిస్తాం అని చంద్రబాబు గారు అన్నారు. తనకు సంఘీభావం తెలిపేందుకు కుప్పం నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలతో మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కుప్పంలో కార్యకర్తలకు అండగా ఉండడం కోసమే ప్రోటోకాల్ ఉన్న ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్‌కు కుప్పం బాధ్యతలు అప్పగించానని, ఎన్నికలు పూర్తయ్యాక ఐదేళ్లు కూడా శ్రీకాంత్ కుప్పం లోనే ఉంటారని, చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే ఏ పార్టీకి లేనంత బలమైన క్యాడర్ తెలుగుదేశం పార్టీ సొంతమని, నాయకులు కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో డా.కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్.మునిరత్నం, ఆర్.చంద్రశేఖర్, డా.సురేష్ బాబు, గౌనివారి శ్రీనివాసులు, గాజుల గోపి, ఖాదర్ బాషా, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, టి.ఎం బాబు నాయుడు, విశ్వనాథ నాయుడు తదితరులు హాజరయ్యారు.

## కరెంట్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారం చెల్లించాలి:సిపిఎం డిమాండ్



**పుత్తూరు, మేజర్ న్యూస్:** కరెంట్ షాక్ తో మృతి చెందిన వెంకయ్య కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ నాయకుడు డిమాండ్ చేశారు. బుధవారం పుత్తూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మృతదేహాన్ని రోడ్డుపై పెట్టించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులతో పాటు సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ వడమాల పేట మండలంలోని టోల్ ప్లాజా పక్కన ఉన్నటువంటి ప్లాట్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రేణిగుంట మండలానికి చెందిన అనకాపల్లి గ్రామానికి చెందిన వెంకయ్య కూలి పని నిమిత్తం గా కరెంట్ పోల్ పనులకు వెళ్లడం జరిగిందని అక్కడ పనిచేస్తున్న సందర్భంలో అతనికి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు వడమాల పేట పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ కుటుంబానికి ఎటువంటి న్యాయం చేయలేదని అందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఆ కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.

## ఈవీఎంల వినియోగంపై
# ఓటర్లకు అవగాహన

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**



ఈ వీ ఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వినియోగంపై ఓట ర్లు అవగాహన కలిగి ఉండాల ని ఏసిపీ రామకృష్ణుడు చెప్పారు. ఎన్నికల కమిష న్, జిల్లా ఎలక్ట్రోరల్ అధికా రి ఆదేశాల మేరకు ఏఈఆ ర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక సంస్థ పరిధిలో బుధవారం మురుకంబట్టు, మురగానపల్లి పరిధిలో ని 7, 8, 9, 11, 21, 22, 23, 25, 52 పోలింగ్ కేంద్రాల్లోని ఓటర్లకు ఈవీఎం వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు ఎలా పని చేస్తాయి? ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి? వేసిన ఓటు నమోదు అయ్యిందా లేదా తెలుసుకోవడం ఎలా, వీవీప్యాట్ ఉపయోగం ఏమిటి అనే అంశాలపై స్థానిక ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈవీఎం పనితీరును ప్రజలు స్వయంగా తెలుసుకునేలా మాక్ ఓటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత బిఎల్వోలు, వార్డు కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి అక్క చెల్లెళ్లకు అండగా ఉంటాం

**"జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి**

**తిరుపతి, మేజర్ న్యూస్:**



కనీస వేతనం ఇవ్వాలని తిరుపతి మున్సిపల్ ఆఫీసు వద్ద నిరసన తెలియజేస్తున్న "అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్‌లకు మద్దతుగా బుధవారం జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అంగన్వాడి అక్క చెల్లెళ్లకు వారు చేస్తున్న తిరుపతి మున్సిపల్ ఆఫీస్ వద్ద నిరసనలో పాల్గొని జనసేన, టిడిపి మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా అంగన్వాడి మహిళలు చేపట్టిన నిరసనకు మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు తిరుపతిలో జనసేన పార్టీ అం గన్వాడీలకు అండగా ఉంటుందని వారి న్యాయమైన పోరాటం కు మా మద్దతు ఎప్పుడూ ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, అకేపాటి సుభా షిని, ముక్కు సత్యవంతుడు, కొండా రాజమోహన్, మునస్వా మి, కిషోర్, గుట్టా నాగరాజు, దినేష్ జైన్, హిమవంత్, హేమంత్, వం శీ, పురుషోత్తం, సాయి దేవ, రమేష్, రవి, హరిక్రిష్ణ, మరియు టిడిపి ముఖ్య నాయకులు, ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జాయింట్ కమిషనర్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



మండలం పరిధిలోని సి రామాపురం, మిట్ట కండ్రిగ, రాయలచెరువు పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పథక పనులను ఉపాధి హామీ పథక జాయింట్ కమిషనర్ ప్లాంటేషన్ విజయవాడ డాక్టర్ ఎం అశోక్ కుమార్ బుధవారం తనకి చేశారు. ఈ క్రమంలోనే సి రామాపురం, మిట్ట కండ్రిగ పంచాయతీ లలో ఇంకుడు గుంత, ఉండుట కందకాల పనులను పరిశీలించారు రాయలచెరువు పేటలో రోజా పూల తోటలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట సాగు ఖర్చులు ఆదాయాలపై ఆరా తీశారు. రైతులు పంట దిగుబడులు లాభసాటిగా రావడంతో ఆనందం వ్యక్తం చేయడంతో జాయింట్ కమిషనర్ అభినందించారు అలాగే వ్యవసాయ కూలీలు, పంటల సాగు విధానంపై అడిగి తెలుసుకున్నారు అనంతరం రైతులతో ముచ్చటిస్తూ పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస ప్రసాద్, పద్మలత ఏపీడి, ఫౌండేషన్ మేనేజర్ అనిల్, ప్లాంటేషన్ సూపర్వైజర్ ప్రమీల, ఏపీవో హంస వేణి, చంద్రశేఖర్ రాజు, భాను, జేఈ మమత, రమేష్ నాగరాజు సుదర్శన్ ఆరోగ్య మేరీ టిఏలు, ఎఫ్ ఏ లు మాధవి డిసోజా లావణ్య, రైతులు, శ్రమ శక్తి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులను ఆదుకోవడంలో సీఎం విఫలం

## - కేంద్రం ఇచ్చిన రూ. 490 కోట్లు ఏం చేశారో చెప్పాలి : బిజెపి డిమాండ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్. ముని సుబ్రహ్మణ్యం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ఎదుట కిసాన్ మోర్చా నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రైతుల దీనస్థితిని అర్థం చేసుకుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొదటి విడతగా 490 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. తుఫాను కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి ఇతర పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నా ముఖ్యమంత్రి తన ప్యాలస్ నుంచి బయటకు కూడా రాలేదన్నారు. అధికార పార్టీ మంత్రుల సైతం రైతులను పట్టించుకోకుండా వదిలేశారనిమండిపడ్డారు. కనీసం వరద నష్టాన్ని అంచనా వేయడంలో, తక్షణ సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం 490 కోట్లు తక్షణ సహాయంగా అందిస్తే దానిని కూడా ఇవ్వకుండా ఏం చేశారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రం బాధిత ప్రజలను ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తుంటే దానిని కూడా వారికి అందనీయకుండా చేయడం దుర్మార్గమన్నారు. తక్షణం కేంద్రం అందించిన నిధులను తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇవ్వాలని మునిసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రైతులను ఆదుకోవడానికి కేంద్రం అందించిన సాయాన్ని కూడా పక్కదారి పట్టించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్రంలో రైతులు పంటలు పండించలేని దయనీయ స్థితికి చేరుకుంటున్నారని ఆయన తెలిపారు. వెంటనే కేంద్రం అందించిన సాయాన్ని రైతులకు అందించాలన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# సీఎం జగన్ కు స్వాగతం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డికి నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత లు స్వాగతం పలికారు. శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

## కారు ద్విచక్రవాహనం ఢీ.. ఇద్దరికి గాయాలు

**గంగవరం, మేజర్‌న్యూస్:**

కారు ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన బుధవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రతాప్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా మండలంలోని మేలుమాయి పంచాయతీ, మబ్బు వాళ్ళ పేట గ్రామానికి చెందిన కృష్ణప్ప, వెంకటేష్‌లు తమ గ్రామం నుండి ద్విచక్ర వాహనంలో పలమనేరు వైపు వస్తుండగా పలమనేరు మదనపల్లి జాతీయ రహదారిపై గంగవరం సమీపం లోని అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్దకు రాగానే పలమనేరు వైపు నుండి మదనపల్లి వైపుకు వెళుతున్న ఓ ఇనోవా కారు వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కృష్ణప్ప, వెంకటేష్ లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డక్షతగాత్రులను108 వాహన సిబ్బంది దీన, ప్రీతి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డ్రాప్ అవుట్ అయిన పిల్లల తల్లిదండ్రులకు
# అవగాహన కల్పించిన పంచాయతీ సెక్రటరీ

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్,**



డ్రాప్ అవుట్ అయిన పిల్లలు తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పిస్తున్న పంచాయతీ సెక్రటరీ

మండలంలోని కనమనంబేడు పంచాయతీలో ట్రైబల్ వెల్ఫేర్ కి సంబంధించిన ఏకలవ్య గురుకుల పాఠశాల నందు లక్ష్మీపురం ఎస్ టి కాలనీకి సంబంధించిన పిల్లలు ఏకలవ్య స్కూల్ నందు డ్రాప్ అవుట్ అవ్వడంతో విషయం తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ ఇందిర ఎంపీపీ సుబ్బలక్ష్మి, అధ్యక్షతన డ్రాప్ అవుట్ అయిన పిల్లల తల్లిదండ్రులను పిలిపించి పిల్లలు చదువు మానేయడం వలన వాళ్ల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోతుంది వాళ్లు కూడా మీలాగా కూలీ పనులకు వెళ్లి జీవనం సాగించాల్సిన రోజులు గడపాల్సి వస్తుంది పిల్లలు చదువుకుంటే వాళ్ళ భవిష్యత్తు బాగుపడుతుందని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్, వైఎస్ఆర్సిపి నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మురళీమోహన్ వాస్తవాలు కనుగొని మాట్లాడాలి

**రాగిమాను పెంట సర్పంచ్ శ్రీహరి.**

**బంగారుపాలెం డిసెంబర్ 13. మేజర్ న్యూస్**




బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమాను పెంట పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మురళీమోహన్ పర్యటనలో చనిపోయిన చుక్కారావు రెండవ భార్య కు భారతికి పెన్షన్ రాలేదని వాస్తవాలు కనుక్కోకుండా ముఖ్య మంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డి పై నిందలు మోపడం సరికాదని తోట శ్రీహరి మీడియా ముందు వాపోయారు. ఒక రేషన్ కార్డులో భర్త చనిపోతే భార్య మాత్రమే అర్హురాలని, దానికి సంబంధించి మొదటి భార్య కుప్ప మ్మకు మూడు సంవత్సరాలుగా పెన్షన్ కల్పిస్తున్నామని, రెండవ భార్యకు అయిన భారతికి ఎలిజిబుల్ లేకపోవడంతో గతంలోని ఆమెకు సర్ది చెప్పినట్లు దీనికి ఆమె అంగీకరించిందని, మురళీమోహన్ పర్యటనలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇలా మాట్లాడడం ఏమాత్రం సబబు కాదని ఆయన హెచ్చరించారు. తాను రెండు సంవత్సరములుగా సర్పంచ్ గా ఉన్నానని సచివాలయ వ్యవస్థ తన పని తాను చేసుకుంటుందని, వాలంటీర్లు కూడా చక్కగా పనిచేస్తున్నారని తప్పు దోవ పట్టించాలని ధోరణిలో పూతలపట్టు ఇన్చార్జి మురళీమోహన్ ఈ రకంగా ప్రస్తావించడం హాస్యాస్పదంగా ఉందని సర్పంచి తోటా శ్రీహరి తెలిపారు.

## నగరపాలక సంస్థ బడ్జెట్ కి కౌన్సిల్ ఆమోదం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** 2024-25 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు, 2023-24 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25 బడ్జెట్ కి నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినట్లు నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన, కమిషనర్ హరిత బడ్జెట్ అజెండాను ప్రవేశపెట్టారు. డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, ఉమాఅజయ్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొని బడ్జెట్ అజండా తీర్మాన అంశాలపై చర్చించి ఆమోదించారు. గురువారం జరిగే కౌన్సిల్ సమావేశంలో స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించిన బడ్జెట్ తీర్మానాలను ప్రవేశ పెట్టి, కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ పురపాలన శాఖ ఆమోదం కొరకు పంపడం జరుగుతుందని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, సెక్రటరీ రాధిక, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, హార్టికల్చరల్ ఆఫీసర్ హరికృష్ణా రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరేదాకా సమ్మె సాగుతుంది

**- రెండో రోజుకు అంగన్వాడీలు సమ్మె, మద్దతు తెలిపిన టిడిపి, జనసేన**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకిచ్చిన హామీలన్నీ నెరవేరే దాకా నిరవధిక సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీలు స్పష్టం చేశారు. స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. వీరికి మద్దతుగా టిడిపి, జనసేన నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టేందుకు ప్రతిపక్ష నేతగా అంగన్వాడిల్లో ఆశలు రేకెత్తించిన జగన్ తీరా గద్దెనెక్కాక మాట తప్పడం-మడమ తిప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కిన అంగన్వాడీలను సముదాయించి హామీలను నెరవేర్చేందుకు చొరవ చూపాల్సిన జగన్ సర్కార్ సమ్మె విరమించకుంటే ఉద్యోగాలు తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, టిడిపి మహిళా విభాగం తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు చక్రాల ఉష, ఉమేష్ రావు, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం, సంక్రాంతి వెంకటయ్య, రేవతి, భారతీ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు అడుగుల జెర్రిపోతు హల్ చల్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని బలిజి మొండి వెంగనపల్లి గ్రామంలో బుధవారం ఏడడుగుల జర్రిపోతు హల్ చల్ చేసింది. దీంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. దీనిని గమనించిన శివ అనే యువకుడు చాకచక్యంగా పామును పట్టుకుని అడవిలోకి వదిలివేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



# మెదడు శస్త్ర చికిత్స లో న్యూరో సర్జరీ పాత్ర కీలకం

**- స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్ వెల్లడి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మెదడు శాస్త్ర చికిత్సలో న్యూరో సర్జరీ పాత్ర కీలకమైనదని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ వెల్లడించారు. స్విమ్స్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో చెరుకూరి నరసింహం, సుభద్రాదేవి 9వ వార్షిక చైర్ ఒరేషన్ బుధవారం శ్రీపద్మావతి వైద్య కళాశాల లెక్చరర్ గ్యాలరీ-1లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రాయల్ హెూబర్ట్ హాస్పిటల్, హెూబర్ట్, టాస్మానియా ఆస్ట్రేలియా డా అరవింద్ కుమార్ దూబే, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఉషాకళావత్, న్యూరోసర్జరీ సీనియర్ ప్రొఫెసర్ డా బి.సి.ఎం.ప్రసాద్, న్యూరో సర్జరీ విభాగాధిపతి డా వి.వి.రమేష్ చంద్ర సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ న్యూరోసర్జరీ విభాగానికి అందించిన సేవలను పరిగణలోనికి తీసుకుని డా అరవింద్ కుమార్ దూబేను ఈ కార్యక్రమానికి ఒరేటర్ ఆహ్వానించామని, వైద్య విద్యార్థులు వైద్య విద్యా కార్యక్రమాల ద్వారా తమ వైద్య పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలని తెలిపారు. డాక్టర్ అరవింద్ కుమార్ దూబే అనూరిజం క్లిప్పింగ్ ఎందుకు కొనసాగించాలనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు వివరించారు. బ్రెయిన్ అనూరిజం క్లిప్పింగ్ అనేది ఒక రకమైన మైక్రోసర్జరీ, దీనిలో మెదడులోని అనూరిజంను మూసివేయడానికి మెటల్ సర్జికల్ క్లిప్ ఉపయోగించబడుతుందన్నారు. సర్జన్ మీ మెదడును చేరుకోవడానికి మీ పుర్రెలో చిన్న ఓపెనింగ్ చేస్తారు. వివరణాత్మక శస్త్రచికిత్సా విధానాలను నిర్వహణకు ఆపరేటింగ్ మైక్రోస్కోప్ చాలా చిన్న పరికరాలను ఉపయోగిస్తారు. నరాలు, రక్త నాళాలు మెదడు కణజాలానికి హాని కలిగించకుండం ఉండటానికి సూక్ష్మ శస్త్రచికిత్స సమయంలో ఖచ్చితత్వం కీలకంఅన్నారు. అనూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సలో, సర్జన్: పుర్రెలో ఎముక కిటికీని తెరుస్తుంది. చుట్టుపక్కల మెదడు కణజాలం నుండి రక్తనాళం అనూరిజంను వేరు చేస్తుందన్నారు. అనూరిజం మెడపై ఒక మెటల్ క్లిప్‌ను ఉంచుతుంది. ఎముకను భర్తీ చేస్తుంది కోతను మూసివేస్తుంది. క్లిప్ ధమని నుండి అనూరిజం వరకు రక్త ప్రవాహాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుందిని తెలిపారు. స్విమ్స్ న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా వి.వి.రమేష్ చంద్ర మాట్లాడుతూ డా అరవింద్ కుమార్ దూబే న్యూరోసర్జరీ విభాగానికి ఎనలేని సేవలందించి, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, వారు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అరవింద్ కుమార్ దుబే ను వైద్య అధికారులు న్యూరో సర్జరీ వైద్యులు గోల్డ్ మెడల్ తో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యాక్రమంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్, డాక్టర్.శివకుమార్, డాక్టర్.వెంకట్, డాక్టర్. ప్రవీణ్, డాక్టర్.సరళ, న్యూరో సర్జరీ వైద్యులు, రేడియాలజీ వైద్యులు, యం.బి.బి.ఎస్ విద్యార్థులు స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.





కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్
ముఖ్యఅతిథి డాక్టర్ అరవింద్ కుమార్ దుబేను సన్మానిస్తున్న వైద్య అధికారులు

## చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు- గాలి చలపతి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు బోను పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి మేనిఫెస్టో వివరాలను బోనుపల్లి గ్రామ ప్రజలకు ఆ పథకాలు గురించి వివరిస్తూ మహిళలకు నెలకి 1500 రూపాయలు చొప్పున వస్తుందని అదేవిధంగా పిల్లలు స్కూలుకి వెళ్లే వాళ్లకి సంవత్సరానికి 15000 లెక్కన కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకి ఇస్తారని, అదేవిధంగా వ్యవసాయ భూమి ఉంటే సంవత్సరానికి 20 వేల రూపాయల లెక్కన, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా, మహిళలకు ఆర్టీసీ ప్రయాణం ఉచితమని, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తారని, నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు ఇస్తారని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో రామానాయుడు, రాజేంద్ర, గిరి, రమేష్, బాలచంద్ర, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. తొట్టంబేడు మండల క్లస్టర్ 11, బోనుపల్లి 290-291వ బూత్ పరిధిలోని 102 కుటుంబాలును కలిశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు

## స్థానికాలయాల్లో ధనుర్మాసం ప్రత్యేక కార్యక్రమాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా ఈ నెల 17 నుంచి జనవరి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 16వ తేదీ రాత్రి 12.34 గంటలకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ మేరకు శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు నిలిపివేస్తున్నట్లు భక్తులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో...తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఈ నెల17 నుంచి జనవరి 14 వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. మొదటిరోజైన డిసెంబరు 17న సాయంత్రం ధనుర్మాసం గంట కారణంగా సహస్రదీపాలంకార సేవ రద్దయింది. ఆలయంలో నెల రోజుల పాటు ఉదయం 4.30 నుండి 6 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. అలాగే తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. శ్రీకోదండరామాలయంలో ఉదయం 4 నుండి 5 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

## అప్పు చెల్లించలేదంటూ యువకుడు నిర్బంధం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో అప్పు చెల్లించలేదంటూ తిరుమలేష్ అనే యువకుడిని ఓ ప్రైవేటు లాడ్జిలో నిర్బంధించారని బాదితుడు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. కుప్పం పోలీసులు లాడ్జి వద్దకు చేరుకుని యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 3 రోజులుగా అన్నం పెట్టకుండా వేదిస్తున్నారని తిరుమలేష్ పేర్కొన్నాడు. అయితే నిర్బంధించిన వారు తిరుమలేష్ సమీప బంధువులు కావడం గమనార్హం... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

## నాని ని గెలిపిస్తే ప్రతి సమస్య పరిష్కారం

**: పులివర్తి సుధా రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి బుధవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నేతలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మిని మేనిఫెస్టోలోని అంశాలను విశదీకరించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డితో స్థానికులు తమ సమస్యలు చెప్పుకున్నారు. డ్రైనేజీ సమస్యలు ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. ఏరియా హాస్పిటల్‌ను పట్టించుకోవడం లేదని వైద్యులు, వైద్య సిబ్బంది, మందులు లేక .. ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా ప్రైవేట్ హాస్పిటల్ వైపు పరుగులు పెట్టాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఇన్ని సమస్యలు లేవని అన్నారు. పులివర్తి నాని ఓటమి చెందినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తున్న నానిపై పూర్తిగా నమ్మకం కలిగిందని మహిళలు అంటున్నారు. ప్రతి ఒక్కరు నానికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సుధారెడ్డికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఎన్. శ్రీరాములు డిమాండ్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చంద్రగిరి నియోజకవర్గ ఆటో డ్రైవర్ల సంక్షేమ అధ్యక్షులు ఎన్. శ్రీరాములు అన్నారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ అధ్యక్షులు ఎన్. శ్రీరాములు హాజరై డ్రైవర్లు ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు చదువుకొని ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి రంగమైన ఆటో రంగంను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఎన్ని ధర్నాలు చేసినా పోరాడిన ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం పడ్డట్టు కూడా లేదన్నారు. ఇప్పటికైనా డ్రైవర్లకు ఈఎస్ఐపిఎఫ్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెట్రోల్, డీజిల్ సిఎన్జి గ్యాస్ ధరలపై పక్క రాష్ట్రాల కంటే చెస్ పేరుతో అధికంగా వసూలు చేస్తున్న దోపిడీని ఆపాలన్నారు. లేని పక్షంలో రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం డ్రైవర్లు చెబుతారని హెచ్చరించారు. నాయకులు మండల కార్యదర్శి రవిచంద్ర, కోటిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాలకృష్ణ, రమేష్, దాము, మనికంఠ, వెంకటనాగులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ దొరస్వామి నాయుడు మృతి

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం మాజీ ఎంపీపీ పుత్తూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వెంకటరామపురం గ్రామానికి చెందిన ఆరి దొరస్వామి నాయుడు బుధవారం అనారోగ్యంతో ఐదు గంటలకు మృతి చెందారు, గత కొద్ది రోజులుగా మద్రాసులోని గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బుధవారం రాత్రి పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమీపంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు టిడిపి నాయకులు సంతాపం తెలిపారు.

## మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కూలిన కల్వర్టు

**- ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం...ముందస్తు చర్యలు శున్యం..**
**- శ్రీకాళహస్తి - సత్యవేడు, చెన్నై రాకపోకలకు అంతరాయం..**
**- తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజలు, ఇకనైనా అధికారులు, స్థానిక నాయకులు చొరవచూపాలని కోరుతున్న ప్రజలు**



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మీచౌంగ్ తుఫాను ప్రభావంతో భారీ వర్షాల సమయంలో వరదయ్యపాలెం సమీపంలో ఎన్ టి ఆర్ నగర్ దాటగానే ఉన్న ఏడుకొండల వారధి వద్ద ఉన్న కల్వర్టు కుంగింది.బుధవారం తెల్లవారుజామున ఆకస్మాతుగా కూలిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ముఖ్యంగా ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన వారి నిర్లక్ష్యం వలనే ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తుంది.కల్వర్టు కూలిపోవడంతో సత్యవేడు నుండి శ్రీకాళహస్తి మరియు శ్రీకాళహస్తి నుండి చెన్నై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.కూలిన కల్వర్టుకు చాలా దూరంలో ఆర్టీసీ బస్సులు ఆపివేయడంతో అవతల వైపు ఉన్న బస్సులు ఎక్కడానికి కిలోమీటరు మేర నడవ వలసిన పరిస్థితి ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు.పోలీసులు మరియు స్థానికుల వాహనదారులకు దారి మరల్చడం(రూట్ డైవర్షన్) విషయంలో సహాయపడ్డారు.ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి యుద్ధ ప్రాతిపదికన కల్వర్టు నిర్మాణానికి కృషి చేయాలని ప్రజల కోరుకుంటున్నారు.

## అంగన్వాడీల జీతాలు తక్షణమే పెంచాలి

**- సమ్మెలో నాయకులు డిమాండ్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఆందోళనలో ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో సమ్మె బాట పట్టారు. సమ్మె చేస్తున్నామని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఐఎఫ్టియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చంద్రగిరి సమ్మె చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీని తిరుపతికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి అరెస్టు చేసి చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. ఆమెను చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు, ఎస్ జయచంద్ర, బాలసుబ్రమణ్యం, ప్రసాద్ రావు, పరామర్శించడం జరిగింది. అనంతరం ధర్నాలో పాల్గొని కార్మికులకు మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి నాగరాజు సిఐటి జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిఐటియు జిల్లా కోశాధికారి ప్రసాదరావు తదితరుల ప్రసంగించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేయడం సరింది కాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ప్రియదర్శిని ,నాగరాజ, గంగమ్మ, సుభాషిని, విమల, లీలావతి, తనని కుమారి, హరిత, సరళ నాగభూషణమ్మ,లీలా, ఏఐటీయూసీ సభ్యులు విజయలక్షి, సరిత, నాగమణి అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వైసీపీ నేత, జెన్ అకాడమీ ఉపాధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహం ఇటీవల



జరిగింది. తిరుపతి సమీపంలోని తాజ్ హొటల్లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ వివాహ రిసెప్షన్‌కి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరయ్యేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో జెన్ అకాడమీ ఉపాధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి పుష్పగుచ్ఛంతో సీఎం జగన్ కు ఘన స్వాగతం పలికారు. భాను ప్రకాష్ రెడ్డి ని సీఎం జగన్ ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు.

## లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ పై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని విభాగాధిపతి ఉషారాణి తెలిపారు. బుధవారం పత్రీజీ ధ్యానకేంద్రం నుండి వచ్చిన ప్రతినిధులు సుజాత, హేమలత ద్వారా విద్యార్థులకు ధ్యానం, ఒత్తిడి నుండి ఎలా అధిగమించాలి అన్న అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భార్గవి, ముత్తులక్ష్మి పాల్గొన్నారు.

## చంద్రబాబు కంటే మంచి పేరు తెచ్చుకుంటా

**: ఎమ్మెల్సీ భరత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ భరత్ పాల్గొని ప్రసంగించారు. భరత్ మాట్లాడుతూ.. 35 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు వన్నియకుల క్షత్రియుల సమస్యలను ఎప్పుడైనా అడిగారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు కంటే మంచి పేరు తెచ్చుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికలలో క్షత్రియులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

## బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా అణచివేస్తున్న జగన్ రెడ్డి

**- జగన్ రెడ్డి పాలనకు రోజులు దగ్గరపడ్డాయి..**

**- టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్**




**తిరుపతి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అణగా తొక్కుతున్నారని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకుందని అందుకే రాష్ట్రంలో పలుచోట్ల అభ్యర్థులను మార్చుతున్నారని చెప్పారు. రెండు రోజుల క్రితం ప్రకటించిన 11 మంది ఇన్చార్జిలలో ఒకరు కూడా గెలిచే పరిస్థితి లేదని వారంతా ఓటమిపాలు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గానికి నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రెడ్డి తలరాత మారదు అన్నారు. జగన్ రెడ్డి పాలనకు చెమర గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని జగన్ రెడ్డి అవినీతి అక్రమ మీద ఇప్పటికే ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మన భవిష్యత్తుకు గ్యారెంటీతో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. ప్రజలను మరొకసారి మోసం చేసేందుకు ఇన్చార్జిలను మార్చుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భూకబ్జాలు, భూదందరులు దౌర్జన్యాలు అక్రమాలు, హత్యలు పెరిగిపోయాయి అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నాటకాలు ఆడిన వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తు మారబోతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, రాము రాయల్ పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయంపై

# రైతులు దృష్టి సారించాలి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**
ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వాసు అన్నారు. ఆయన బుధవారం మండలంలో ప్రకృతి వ్యవసాయ పద్దతులలో సాగు చేసిన వ్యవసాయ పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమిసంహారక మందులు వాడకంతో దిగుబడి వచ్చిన వ్యవసాయ పంటలను తినడం వలన జబ్బులు బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు సురేంద్రరెడ్డి, రమేష్, కోమల, రిసోర్స్ పర్సన్ లు రెడ్డమ్మ, విమల, శ్రీహరి, అనంతలక్ష్మి, సుధారాణి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబదించినది కిట్లు పంపిణీ కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్**



డిసెంబర్ 15 తేదీ నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించిన ఆట వస్తువులను శాంతిపురం మండలం లోని 20 సచివాలయాల పంచాయితీ కార్యదర్శు లకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పట్టాభి, ఎంపీడీవో హేమమాలిని, ఈవోపీఆర్డి ఈశ్వర్, పలువురు ఎంపీటీసీలు సర్పంచు లు ఏవి జయరాం రవికుమార్ జూనియర్ అసిస్టెంట్ నంజుండరావు పలువురు పంచాయతీ కార్యదర్శులు రవి నాయక్ నరేష్ బంగారు నాయక్ జ్యోతి వనిత అశ్వతనారాయణ శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శుభమస్తు 5వ లక్కీడ్రా విజేత సౌందర్య

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



తిరుపతిలోని ప్రముఖ షాపింగ్ మాల్ శుభమస్తు నిర్వహిస్తున్న పెద్ద పండుగలు పెద్ద పెద్ద కార్లు రోజుకో స్కూటర్ స్కీం లో భాగంగా 5వ రోజు లక్కీ డ్రా విజేతగా విజయవాడ కు సౌందర్య గెలుపొందారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన లక్కీ డ్రా ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ తిరుత్తిణి శైలజ చేతుల మీదుగా కూపన్ తీసి విజేతను ప్రకటించారు. షాపింగ్ మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి జనవరి 14వ తేదీ వరకు 37 రోజులపాటు ప్రతిరోజు లక్కీ డ్రాలో శుభమస్తు ఖాతాదారులు బహుమతులు పొందే అవకాశం ఉందన్నారు. 37 ఎలక్ట్రిక్ స్కూటర్లు, రెండు కార్లను ఖాతాదారుల కోసం బహుమతుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాంచ్ మేనేజర్ మునిశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు గుర్తించండి : జిల్లా కలెక్టర్

**తిరుపతి మేజర్ న్యూస్**



గత మాసం జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు నెం.535 రెవెన్యూ (లాండ్స్ -1) శాఖ, తేది. 11.11.2023 జారీ చేసిందని, ఇంటి స్థలాలకు అవసరమైన భూములు త్వరితగతిన గుర్తించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లాలోని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ జిల్లా కమిటీ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా కమిషనర్ ఐ అండ్ పి ఆర్ వారు పరిశీలించి నేటి వరకు అందిన జిల్లాలోని 137 మంది జాబితాను పంపారని, ఈ లోపు అవసరమైన స్థలాలు గుర్తించి, సేకరణకు సంబంధిత ఆర్డీఓ లు చర్యలు చేపట్టాలని సూచించారు. స్థల సేకరణకు అయ్యే ఖర్చులో 60 శాతం ప్రభుత్వం వెచ్చించ నున్నదని, 40 శాతం జర్నలిస్ట్ వాటా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# అంగన్‌వాడి వర్కర్ల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతున్న చిత్తూరు టీపీడీ నాయకులు

### అంగన్‌వాడి వర్కర్ల నిరవధిక సమ్మెకు టీడీపీ మద్దతు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**



చిత్తూరు నగరంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడి వర్కర్లు చేపట్టిన డిమాండ్ల పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు మద్దతుగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అంగన్వాడీ కేంద్రాల మనోవికాస కేంద్రాలుగా తీర్చిదిద్ది అంగన్వాడి వర్కర్లను హెల్పర్లను ఆత్మగౌరవంతో గౌరవప్రదంగా ఉద్యోగాలు చేసుకునే విధంగా పరిపాలించారు. ఆనాడు వారి జీతం 4200 ఉన్న అంగన్వాడి వర్కర్ వేతనాన్ని 6300 పెంచి 10500 రూపాయలు చేసిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని, అలాగే అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వాటి సంక్షేమానికి నిధులు వెచ్చించి అభివృద్ధి చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలిపారు. కానీ వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్లలో అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తూ అంగన్వాడి వర్కర్ల ను,హెల్పర్ల సమస్యలను పట్టించుకోకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తూ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అంగన్వాడి వర్కర్లు హెల్పర్ల సమ్మెకు మద్దతుగా అండగా నిలిచి వారి సమస్యల పైన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో మన భవిష్యత్తుకు మనం కాపాడుకోవాలంటే, ప్రజాస్వామ్యుతంగా జీవించాలన్న తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికారులు వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, నగర కార్పొరేటర్ అశోక్, చిత్తూరు నియోజకవర్గ బీసీల అధ్యక్షులు ఈశ్వర్, శంకర్ తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

### మినీ సెంటర్ ను

# మెయిన్ సెంటర్ గా మార్చాలి

### - లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి.

### - సమ్మెలో యూనియన్ చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్.



**కుప్పం, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో.. నేటి నుంచి సమ్మె చేస్తున్నామని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కుప్పంలో ప్రాజెక్టులో రెండవ రోజు సమ్మె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.పి.లలిత లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేయడం సరైన పద్దతి కాదన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను ఉక్కుపాదంతో మోపిన సందర్భంలో ఆ ప్రభుత్వాలను ఇంటికి పంపించిన చరిత్ర అంగన్వాడీలకు ఉందని ఈ ప్రభుత్వం దానిని మర్చిపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం అధికారులు ఎన్ని నిర్బంధాలు విధించిన నేటి నుండి నిరవదిక సమ్మె జరిగి తీరుతుందని దాని ఆపడం ఎవరితరం కాదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రకరకాల యాప్ ల పేరుతో అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు.పని భారం పెంచేసి అనారోగ్యానికి గురవుతున్నారనీ..మినీ సెంటర్ ను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని పోరాటాలు చేసి సాధించుకున్న హెల్పర్లను అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసి సరుకులు నాణ్యంగా లేకపోవడంతో లబ్ధిదారులు గొడవలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోగ్యాలు కాపాడే విధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం, ప్రాజెక్టు నాయకులు సరళ, కస్తూరి, ఐఎఫ్టియు మహాలక్ష్మీ పాటు అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.